క్లుప్తంగా

సీసీ లైనింగ్ కోసం సర్వే



దొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని మారంపల్లి లిఫ్టు కెనాల్‌కు సీసీ లైనింగ్ కోసం ఇరిగేషన్ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. నూత్‌పల్లి శివారులో కోతకు గురవుతున్న కెనాల్ ప్రాంతంలో కిలో మీటరు మేర సీసీ లైనింగ్ వేయనున్నట్లు ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.90లక్షల అంచనా అవుతుందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. నిధులు మంజూరుకాగానే సీసీ లైనింగ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నాయకులు గోపిడి గంగారెడ్డి, లిఫ్టు డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేక్ వ్యాఖ్యలు సరికావు



ఆర్మూర్‌టౌన్: నేతకాని కులంపై ఎమ్మెల్యే వివేక్ చేసిన వ్యాఖ్యలు సరికావని, వెంటనే వెనక్కి తీసుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద గురువారం సంఘం ఆధ్వర్యంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దిష్టిబొమ్మ దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు దుర్గాం రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.

కార్మికశాఖ ఆన్‌లైన్ సేవలు పునరుద్ధరించాలి



బోధన్: రాష్ట్ర కార్మికశాఖ ఆన్‌లైన్ సేవలను పునరుద్ధరించాలని, భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం బోధన్ సహయ కార్మిక అధికారి కార్యాలయంలో ఏఎల్‌వో నరేంద్ర రాజుకు ఏఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ కుర్తె లింగం, ప్రతినిధులు వినతిపత్రం అందించారు. మూడు నెలలుగా కార్మికశాఖ ఆన్‌లైన్ సేవలు నిలిపివేశారని తెలిపారు. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. నాయకులు గంగాధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



రెంజల్(బోధన్): త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ సూచించారు. దూపల్లిలో గురువారం మండల నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు రాములు, సాయరెడ్డి, దనుంజయ్, గంగాక్రిష్ణ, ఏఎంసీ డైరెక్టర్‌లు కుర్మె శ్రీనివాస్ యాదవ్, అంజయ్య, నాయకులు సాయిబాబగౌడ్, గంగారెడ్డి, సాయరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



బోధన్‌టౌన్ (బోధన్): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి పరిశీలించారు. త్వరగా పూర్తిచేయాలని వారు కాంట్రాక్టర్‌కు సూచించారు. హెచ్‌ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆలూర్‌లో చెకుముకి సైన్స్‌టెస్టు

ఆర్మూర్: ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి సైన్స్ టెస్టు నిర్వహించారు. హెచ్‌ఎం రాజేష్, ఉపాధ్యాయులు గణేష్, సువర్ణ, సురేష్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో చరిత్ర సబ్జెక్టు బోధించుటకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రిక ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం మార్కులు ఉన్న వారు అర్హులన్నారు. అలాగే నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులకు ఈనెల 9న రాత పరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు తెలపారు.

2 గదులు.. మీడియాలు

ఒక్కో గదిలో మూడు క్లాసులు
- జిరాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాల దుస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- బోధనలో టీచర్ల ఇబ్బందులు



జిరాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాల వరండాలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు



నిలిచిన గదుల మరమ్మతులు

ఆర్మూర్‌టౌన్: విద్యారంగాన్ని పటిష్టం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నామని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో ఫలితాలు రావడం లేదు. పలుచోట్ల సరిపడ తరగతి గదులు, సౌకర్యాలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితే ఆర్మూర్‌లోని జిరాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో నెలకొంది. ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతోపాటు ఉర్దూ మీడియం కూడా ఉంది. 85 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం, 55మంది ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసిస్తున్నారు. కానీ పాఠశాలలో కేవలం బోధనకు అనువుగా కేవలం రెండే తరగతి గదులు ఉన్నాయి. ఒక గదిలో ఇంగ్లీష్ మీడియంలో 3వ, 4వ, 5వ తరగతులు, వరండలో 1వ, 2వ తరగతులు కొనసాగుతున్నాయి. అలాగే మరో గదిలో ఉర్దూ మీడియంలో మూడు తరగతులు, వరండాలో రెండు తరగతులు కొనసాగుతున్నాయి. పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కనీస సౌకర్యాలు కరువు..

పాఠశాలలో కనీస తాగునీరు సౌకర్యం లేదు. బడి భవనానికి ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ఆవరణలో ఉన్న బోరుబావిని, గదుల తలుపులను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి ఎతుకెళ్లారు.



వరండాలోనే వంట చేస్తున్న సిబ్బంది



ఒకే గదిలో కూర్చున్న ఉర్దూమీడియం మూడు తరగతులు విద్యార్థులు

విద్యార్థులు నీటిని ఇంటి నుంచి బాటిల్‌లో తెచ్చుకోవాల్సిన పరిరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం మన ఊరు మన బడిలో కార్యక్రమంలో భాగంగా ఐదు తరగతి గదులకు మరమ్మత్తులు చేయాల్సిన ప్పటికి మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. అలాగే వంటగది నిర్మాణం సైతం నిలిచిపోవడంతో వరండాలోనే వంట చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునేవారు లేరని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, సరిపడ తరగతి గదులు, పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి.

–గంగామణి, విద్యార్థి తల్లి, ఆర్మూర్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. సరిపడ తరగతి గదులు లేకపోవడంతో బోధనకు ఇబ్బందులు పడుతున్నాం. ఒక్కో గదిలో మూడు తరగతులు నిర్వహిస్తున్నాం. అయినప్పటికీ ప్రతిరోజు విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నాం.

–సంతోష్,రాణి, హెచ్‌ఎం, ఆర్మూర్

‘సర్వేలో వివరాలు పక్కాగా సేకరించాలి’

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ప్రజల వివరాలను పక్కాగా సేకరించాలని సిబ్బందికి అధికారులు సూచించారు. ఈమేరకు గురువారం పలు మండలాల్లో సర్వే తీరును స్థానిక అధికారులు పరిశీలించారు. ఆర్మూర్‌లో చేపట్టిన సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్వే సిబ్బందికి సూచించారు. కోటగిరి, పోతంగల్ మండలాల్లో కొనసాగుతున్న సర్వేను జిల్లా పరిషత్ సీఈవో ఉషా పరిశీలించారు. సర్వే కోసం వస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించి, వివరాలు తెలియజేయాలని కోరారు. కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూర్‌లో సర్వేను డీఆర్‌డీవో సాయాగౌడ్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సర్వేను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని తెలిపారు. బోధన్ డివిజన్‌లో కొనసాగుతున్న సర్వేకు ప్రజలు సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఒక ప్రకటనలో కోరారు. ఆలూర్ మండలకేంద్రంలో సర్వేను తహసీల్దార్ రమేష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర విజయ్ ప్రారంభించారు.



హసకొత్తూర్‌లో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సాయాగౌడ్



ఆర్మూర్ పట్టణంలో..



పోతంగల్‌లో..



ఆలూరులో..



శ్రీరాంపూర్‌లో..

సంక్షిప్తం

పశువులకు టీకాలు

మాక్లూర్: మండలంలోని అమ్రాద్ గ్రామంలో గురువారం మండల పశు వైద్యులు కిరణ్ దేశ్ పాండే, ఉమా సాహెర్ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. సిబ్బంది వినీత, హమ్మద్ పాషా, కళ్యాణి, గంగాధర్, శ్యామల, పుష్ప, సలీం, సుదీర్ పశువు పెంపకం దారులు పాల్గొన్నారు.

రెంజల్ ఎంఈవోగా ఆంజనేయులు

రెంజల్(బోధన్): రెంజల్ ఎంఈవోగా రెంజల్ హైస్కూల్ హెచ్‌ఎం ఆంజనేయులును నియమిస్తు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన గణేశ్‌రావ్ ఇటీవల పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో ఎడపల్లి ఎంఈవోకు ఇన్‌చార్జి బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు. ప్రస్తుతం ఆంజనేయులకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

విద్యార్థులకు కంటి పరీక్షలు

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లి హైస్కూల్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం జిల్లా అంధత్వ నివారణ సొసైటీ, ఆర్‌బీఎస్‌కే సంయుక్తంగా కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందించారు. వైద్య సిబ్బంది విజయభాస్కర్, శ్రావణ్‌కుమార్, రవీందర్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో గురువారం మాజీ సీఎం కేసీఆర్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. కిసాన్‌నగర్ నుంచి నాగాపూర్, జలాల్‌పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. మాజీ ఎంపీపీ నాగాభూషణం, మాజీ జెడ్పీటీసీ లావణ్య, నాయకులు నారాయణ, రామరాజుగౌడ్ ఉన్నారు.

చేపల పెంపకంపై అవగాహన

మోర్తాడ్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిషరీస్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు గురువారం కళాశాల అధ్యాపకుడు శ్రీనివాస్ చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. నీటిలో పెరిగే జీవాలు, నీటి లవణీయత, భౌతిక, రసాయన లక్షణాల గురించి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ

వేల్పూర్: మండలంలోని మోతె ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం గ్రామానికి చెందిన చేపూర్ మనోహర్‌రెడ్డి క్రీడాదుస్తులు వితరణ చేశారు. హెచ్‌ఎం వైద్యగణేష్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

వేల్పూర్: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 1917 నవంబరు 7న పాఠశాలలో చేరిన దినాన్ని గురువారం రామన్నపేట్ గ్రామంలో అంబేడ్కర్ యూత్ సభ్యులు జాతీయ విద్యార్థి దినోత్సవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. యూత్ సభ్యులు బాబూరావు, ప్రవీణ్, శివ, సన్ని తదితరులు పాల్గొన్నారు.

దంతవైద్య శిబిరం

ఆర్మూర్: ఆలూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యుడు శ్రీనివాస్ నాయక్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఆర్మూర్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆర్మూర్ ఎంఈవో రాజగంగారం సూచించారు. పెర్కిట్‌లోని నారాయణ పాఠశాలలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఏజీఎం శివాజీ, పాఠశాల కోఆర్డినేటర్ నరేష్, అజీమా, కల్పన, పాఠశాల డీన్ సందీప్, శైలజ, స్రవంతి, ఏవో నవీన్, ప్రిన్సిపాల్ రజని కుమార్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అందజేత

రుద్రూర్: మండలంలో పలువురు బాధితులు గతంలో ఫోన్లను పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఫోన్లను రికవరీ చేశారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సదరు బాధితులకు గురువారం ఫోన్లను ఎస్సై సాయన్న అందజేశారు.

9న డీవీకే విగ్రహావిష్కరణ

ఆర్మూర్: బీడీ కార్మికుల ఉద్యమ గొంతుక దుర్గంపూడి వెంకట కృష్ణ(డీవీకే) స్మారకార్థం ఆర్మూర్‌లో ఈ నెల 9న ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న పేర్కొన్నారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో గురువారం కార్యాక్రమ వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించారు. నాయకులు నజీర్, తూర్పటి శ్రీనివాస్, భద్రయ్య, రమేష్, మంజుల, రిషిత, గిరిజ, కార్మికులు పాల్గొన్నారు.

10న మాల కులబంధువుల సమ్మేళనం

రుద్రూర్: జిల్లా కేంద్రంలో ఈనెల 10న మాల కుల బంధువుల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు మాల మహానాడు అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న పిలుపునిచ్చారు. కోటగిరిలో గురువారం కార్యక్రమ కరపత్రాలు వారు ఆవిష్కరించారు. రాజకీయాలకు అతీతంగా మాల ప్రజాప్రతినిధులు, యువకులు, నాయకులు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన కోరారు. నాయకులు రాములు, సైదయ్య, సాయిలు, గంగారాం, శివశంకర్, తుకారాం, బాబురావ్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

రుద్రూర్: కోటగిరిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసాయి, అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం పోతంగల్‌కు చెందిన సితాలే విజయ్‌కుమార్, ఆయన సోదరులు రూ.18వేలు విరాళం అందజేశారు. పోల అశ్విన్ స్వామి, సితాలే మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవకళాకారులకు శిక్షణ

ఆర్మూర్: పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం విప్లవ కళాకారులకు కళలపై అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్, ఆర్మూర్ డివిజన్ నాయకుడు దామోదర్ మాట్లాడుతూ.. సాహిత్యం కళల అభివృద్ధి కోసం డీవీకే ఎంతో కృషి చేశారన్నారు. కళాకారులు గోదావరి, రమ, సత్తెమ్మ, అనిల్, సరిత, అరవింద్, చరణ్, గంగారాం పాల్గొన్నారు.

అమరవీరుల స్మారక సభను జయప్రదం చేయాలి



ఆర్మూర్: పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య శివాజీ కోరారు. మండలంలోని అమ్దాపూర్‌లో గురువారం సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమ సమాజం కోసం అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదామని, కార్మికుల ఉపాధి రక్షణ కోసం అమరవీరుల స్ఫూర్తితో ఆందోళన చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పద్మ, లక్ష్మి, రాజు, గోదావరి, నాగమణి, పోసాని, లింగవ్వ పాల్గొన్నారు.

నందిపేట్ (ఆర్మూర్): ఆర్మూర్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎస్ కే అబ్దుల్ కోరారు. మండలంలోని వెల్మల్ గ్రామంలో గురువారం ఆయన మాట్లాడారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నాయకులు దేవన్న, ప్రజా సంఘాల నాయకులు సాగర్, వెల్మల్ నరసయ్య, కుబీర్ పాల్గొన్నారు.

ధరణి తప్పిదాలను సరిచేయండి



ఆర్మూర్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: గత ప్రభుత్వం హయాంలో ధరణి పోర్టల్‌లో జరిగిన తప్పిదాలను సరి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన రెవెన్యూ, విద్యా శాఖ, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గంలో పలు సమస్యలపై వారితో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలిచ్చారు. ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ గజానంద్, ఎంఈవో రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



బోర్గం(కె)లో మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య ..



బోధన్‌లో మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) నేతలు

మాక్లూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు వేల్పూరు భూమయ్య అన్నారు. మండలంలోని బోర్గం(కె)లో గురువారం నిర్వహించిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రజలు బలమైన ఉద్యమాలను నిర్మించుకున్నప్పుడే అమరులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. మండల కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

బోధన్: విప్లవ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ సహయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. పట్టణంలోని తట్టికోట కాలనీలో గురువారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోపిడీ, పీడన లేని సమ సమాజం కోసం పోరాడిన అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు పడాల శంకర్, సాయిలు, నాగమణి, బీపాషాబేగం, పోశెట్టి, అరుణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా మహా రుద్రయాగం



బాల్కొండ: మండల కేంద్రంలో అమృతధార సేవా సంస్థ ఆధ్వర్యంలో పండితుడు హరచారి నారాయణ నిర్వహిస్తున్న మహారుద్ర యాగం వైభవంగా కొనసాగుతోంది. గురువారం యాగంలో ఎమ్మెల్యే ధనపాల్‌సూర్యనారాయణగుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణార్థం మహరుద్రయాగం,, మృత్యుంజయ హోమం నిర్వహించడం అభినందనియామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, వీహెచ్‌పీ నాయకులు కత్రాజీ నరెందర్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు నర్సయ్య , నాయకులు తదితరులు ల్గొన్నారు.

నేడు సహస్ర అర్జున జయంతి

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సహస్ర అర్జున జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సమాజ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే సాయంత్రం స్వామివారి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేడుకలకు క్షత్రియ కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు

భక్తిశ్రద్ధలతో దీపోత్సవం



ఆర్మూర్ టౌన్: పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు, కాకడ హారతి నిర్వహించారు. అలాగే మహిళలు ఆలయ పూజారికి దీపదానం చేశారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – అప్పుడో ఇప్పుడో ఎప్పుడో (తెలుగు)-1.05 భూల్ భులయ్యా - 3 (హిందీ) - 3.50 సింగం అగైన్ (హిందీ)- 6.50 జితేందర్‌రెడ్డి (తెలుగు)-10.00

స్క్రీన్-2 – లక్కీ భాస్కర్ - 10.00 1.15 7.30 10.45 బ్లడీ బెగ్గర్(తెలుగు)- 4.30

స్క్రీన్-3 – అమరన్(తెలుగు)-12.00 3.30 7.00 10.30

స్క్రీన్-4 – క (తెలుగు)- 11.50 3.05 6.15 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో (తెలుగు)-9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 క(తెలుగు)- 4.30 10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)- 7.30



స్క్రీన్-2 అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45

స్క్రీన్-3 సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45

స్క్రీన్ -4 భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30

స్క్రీన్-3 అమరన్ -10.20, 4.20, 10.35 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30

లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800